నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబ్‌నగర్
## నారాయణపేట

శుక్రవారం 1 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 1, 2023

MAHABUBNAGAR
NARAYANPET

పేజీలు PAGES : 12

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలోని పద్మాలయ హైస్కూల్‌లో ఓటు వేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్



కోయిలకొండ మండలంలోని శేరివెంకటాపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

మక్తల్ మున్సిపాలిటీలోని 164వ పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



జడ్చర్ల పట్టణంలోని సెయింట్ ఆగ్నేస్ పాఠశాలలో ఓటు వేసి సిరా గుర్తు చూపిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



భూత్పూర్ మండలంలోని అన్నాసాగర్‌లో ఓటు వేసిన దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి





## ఉద్రిక్తం
పలు ప్రాంతాల్లో తోపులాటలు, ఘర్షణలు

- మక్తల్ బీఆర్‌ఎస్ అభ్యర్థిపై దాడికి యత్నం
- కొల్లాపూర్, అచ్చంపేటలో కాంగ్రెస్ దౌర్జన్యం
- కోడేరులో హస్తం అభ్యర్థి జూపల్లి హైడ్రామా
- పీకేపల్లి మండలంలో కత్తులతో తెగబడిన కాంగ్రెస్

5



కోస్గి మండలం మీర్జాపూర్‌లో ఓటేసిన కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



- ఉమ్మడి జిల్లాలో భారీగా పోలింగ్
- ఉదయం నుంచే బారులుదీరిన ఓటర్లు
- కొన్ని చోట్ల మొరాయించిన ఈవీఎంలు
- ఆలస్యంగా ప్రారంభమైన ప్రక్రియ
- స్ట్రాంగ్‌రూంలకు చేరిన ఈవీఎంలు
- భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

అసెంబ్లీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. ఉమ్మడి జిల్లాలో భారీగా పోలింగ్ నమోదైంది. కొన్ని చోట్ల చెదురుమదురు ఘటనలు మినహా సజావుగా సాగింది. ఉదయం 7 గంటల నుంచే కేంద్రాల వద్ద ఓటర్లు బారులుదీరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతవాసులు ఓటేసేందుకు ఆసక్తి చూపారు. ట్రాన్స్‌జెండర్లు సైతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించగా.. మరమ్మతుల అనంతరం ఆలస్యంగా ఓటింగ్ ప్రారంభమైంది. మరికొన్ని చోట్ల సాయంత్రం 5 గంటల్లోపు కేంద్రాల వద్దకు వచ్చిన వారిని అనుమతించడంతో రాత్రి వరకు ప్రక్రియ కొనసాగింది. మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, బాలరాజు, హర్షవర్ధన్‌రెడ్డి, జైపాల్‌యాదవ్, కృష్ణమోహన్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి విజయుడుతోపాటు ఎంపీ మన్నె, ఎమ్మెల్సీ చల్లా, ముఖ్య నాయకులు, కుటుంబసభ్యులు ఓటు వేశారు. అనంతరం ఈవీఎం మిషన్లను అధికారులు స్ట్రాంగ్‌రూంలకు తరలించారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

*- మహబూబ్‌నగర్, నవంబర్ 30*
*(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

లోపలి పేజీల్లో..

# ఓటెత్తారు





మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని జైనల్లిపూర్ గ్రామంలో ఓట్లు వేసేందుకు బారులుదీరిన ఓటర్లు



### పోలింగ్ వివరాలు

| నియోజకవర్గం | పోలింగ్ శాతం |
|---|---|
| మహబూబ్‌నగర్ | 70.41 |
| జడ్చర్ల | 81.18 |
| దేవరకద్ర | 82.33 |
| నారాయణపేట | 78.29 |